



రాంగోపాల్‌పేట్ నల్లగుట్ట, బేగంపేట్ మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

# సజావుగా ముగిసిన ఎన్నికలు

## కుటుంబ సమేతంగా వచ్చి ఓటు వేసిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

- **పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్త్**
- **ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగిన పోలింగ్**
- **ఓటు వేసేందుకు భారీగా తరలివచ్చిన స్థానికులు**



వెస్ట్ మారేడ్‌పల్లిలో ఓటు వేయడానికి కుటుంబ సమేతంగా వస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్/బన్సీలాల్‌పేట, నవంబర్ 30: సనత్‌నగర్ నియోజకవర్గంలో గురువారం జరిగిన శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల అధికారులు, పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో ఆరు డివిజన్‌లలోనూ ఉదయం 7 నుంచే ఓటర్లకు పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు అనుమతి నిచ్చారు.

- సనత్‌నగర్, అమీర్‌పేట్, బేగంపేట్, రాంగోపాల్‌పేట్, బన్సీలాల్‌పేట్,మోండామార్కెట్‌లలోని ఆరు డివిజన్‌లలో మొత్తం 229 పోలింగ్ స్టేషన్‌లలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.
- ఓటు వేసేందుకు యువతతో పాటు వృద్ధులు, వ్యాపారస్థులు, సీనియర్ సిటిజన్స్ పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు.
- బేగంపేట్, రాంగోపాల్‌పేట్ డివిజన్‌లలో కొన్ని పోలింగ్ స్టేషన్‌ల వద్ద క్యూలైన్‌ల్లో నిలబడి స్థానికులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి తలసాని కుటుంబం

సనత్‌నగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ శాసనసభ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం తరువాత తన కుటుంబ సభ్యులతో కలిసి వెస్ట్ మారేడ్‌పల్లిలోని కస్తుర్బా బాలికల పాఠశాలలో ఉన్న పోలింగ్ బూత్‌లో సతీసమేతంగా వెళ్లి ఓటు వేశారు.

- బేగంపేట్‌లో కార్పొరేటర్ మహేశ్వరి దంపతులు ఓటు వేసి వారి హక్కును వినియోగించుకున్నారు. వీరితో పాటు రాంగోపాల్‌పేట్ మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, కోశికే కిరణ్మయికిషోర్‌లు సుభాష్‌రోడ్డులో ఉన్న పోలింగ్ కేంద్రం వద్ద ఓటు హక్కును వినియోగించుకున్నారు.వీరితో పాటు బన్సీలాల్‌పేట్, అమీర్‌పేట్, సనత్‌నగర్ డివిజన్‌ల కార్పొరేటర్లు ఓటు హక్కును వియోగించుకున్నారు.

### మాధవరం కృష్ణారావుకు మద్దతుగా ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో...

కూకట్‌పల్లి నియోజకవర్గం బేగంపేట్ డివిజన్‌లోని ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు కేవీ రాజు ఆధ్వర్యంలో జై తెలంగాణ అంటూ వందలాది మంది స్థానికులు పోలింగ్ వద్దకు వెళ్లి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



పద్మారావునగర్‌లోని హమాలీబస్తీకి చెందిన దివ్యాంగుడిని ఓటు కోసం వీల్‌చైర్‌లో తీసుకెళ్తున్న వలంటీర్లు



బేగంపేట్‌లో ఓటు వేసిన కార్పొరేటర్ మహేశ్వరి దంపతులు



నల్లగుట్ట స్కూల్ వద్ద వీల్ చైర్‌లో తీసుకెళ్తున్న సిబ్బంది



సనత్‌నగర్ బీకేగూడలో తన చిన్నారితో కలిసి ఓటు వేసిన మహిళ



ఓల్డ్ బోయిగూడలో మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్ దంపతులు



సుభాష్ రోడ్డులో ఓటు వేసిన మాజీ కార్పొరేటర్ కిరణ్మయికిశోర్, తలసాని సోదరులు



పీజీ రోడ్డులో..

## బాధ్యతగా ఓటు వేసిన ఓటర్లు..



బోయిగూడలోని ఓ పోలింగ్ బూత్‌లో 5 గంటలకు వేచి ఉన్న ఓటర్లు



ఓటర్లకు పోలింగ్ కేంద్రాల సమాచారం ఇస్తున్న వలంటీర్లు



బన్సీలాల్‌పేట్‌లో ఓటు వేసిన కార్పొరేటర్ హేమలత, లక్ష్మీపతి దంపతులు



వృద్ధులను వీల్ చైర్ల సహాయంతో ఓటింగ్‌కు తీసుకెళ్తున్న వలంటీర్లు



భోలక్‌పూర్‌లో ఓటు వేసిన మాజీ కార్పొరేటర్ సావిత్రి, బీఆర్‌ఎస్ నాయకులు

